

# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 08 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 10




# బొగ్గుబావుల ప్రయివేటీకరణను ఒప్పుకోం...

ప్రధాని మోడీ వెనక్కి తగ్గు.. లేదంటే నిగ్గు తేలుస్తాం

– సింగరేణి పరిరక్షణకు అందరూ కదిలి రండి

– మాట తప్పిన మోడీకి ముచ్చెమటలు పట్టాలి

– నేడే కొత్తగూడెం కేంద్రంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

– బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 7 (మనం ప్రతినిధి) :** తెలంగాణకే తలమానికంగా నిలిచి వెలుగు జిలుగుల సింగరేణిని చిమ్మ చీకటిగా మార్చే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని, సింగరేణి బొగ్గు బావుల ప్రైవేటీకరణకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నాన్ని విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ధ్వజమెత్తారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగ మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ కోసం భావితరాల భవిష్యత్తు కోసం, సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆభాసుపాలు చేస్తూ, ముఖ్యమంత్రి 2లో...






## జిల్లా వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

కల్లూరులో సిలువ మోసిన ఎంఎల్ఏ సండ్ర

వార్తలు లోపలి పేజీల్లో...



# ప్రధాని పర్యటనను నిరసించండి

– బండి సంజయ్ టెర్రరిస్టు కంటే ప్రమాదం

– పార్లమెంట్ చరిత్రలో ఇవి చీకటి రోజులు

– లీకేజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

– సమిష్టిగా వామపక్ష కార్యాచరణ

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ఖమ్మం, ఏప్రిల్ 7 (మనం బ్యూరో) :** రాష్ట్రం పట్ల వివక్షత చూపుతూ తెలంగాణ సిరుల తల్లిగా పేరొందిన సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు యత్నిస్తున్న ప్రధాని మోదీ పర్యటనను భారత కమ్యూనిస్టుపార్టీ నిరసిస్తున్నదని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. తెలంగాణలో బొగ్గుగనులను ప్రైవేటీకరణ చేస్తున్న మోదీ బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలలో బొగ్గునిక్షేపాలను కోలిండియాకు అప్పగించారని సాంబశివరావు ఆరోపించారు. శుక్రవారం సి.పి.ఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ విభజన హామీలను ఏ ఒక్కటీ అమలుచేయక పోగాప్రధాని స్థాయిలో మోదీ అబద్దాలు చెబుతున్నారని ఆయన తెలిపారు. కోయగూడెం ఓ.సి.ని అరవిందో కంపెనీకి అప్పగించారని ఆయన తెలిపారు. గతంలో మోదీ వచ్చినప్పుడు సైతం రాష్ట్ర సమస్యలను పరిష్కారించాలని ర్యాలీనిర్వహించామని ఆయన మోదీ వైకరి మారక పోవడంతో ఇప్పుడు ప్రధాని పర్యటనను నిరసిస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఒక ఐ.ఎ.ఎం, ఐ.ఐ.టి, మెడికల్ కాలేజి ఇవ్వని మోది ఈనెల 8న హైదరాబాదు పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాపితంగా కార్యక్రమాలను చేపడతామన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ టెర్రరిస్టుకంటే ప్రమాదమని లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చలగాట మాడేందుకు ప్రయత్నించిన బండి సంజయ్ క్షమించరాని నేరం చేశాడని సాంబశివరావు తెలిపారు. టి.ఎస్.పి.ఎస్. ప్రశ్నా పత్రం లీకేజికి సంబంధించి రాజశేఖర్‌రెడ్డి ఎవరు? 2లో...

# ఉత్పత్తిలో వలస కూలీ



– మిర్చి కోయడంలో వారు నేర్పరులు

– కూలీల కొరతతో పంటను వదిలేసిన ఘటనలు అనేకం

– ఇక్కడి అభివృద్ధిలో వారి పాత్రను గౌరవిద్దాం

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 7 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఉత్పత్తి అవుతున్న లక్షలాది టన్నుల మిర్చి పంట ఎగుమతుల ప్రక్రియలో వలస కూలీల పాత్ర మరవలేనిది. జిల్లాలో రికార్డు స్థాయిలో వేలాదిమంది కూలీలు మిర్చి పంటను కోసేందుకు రెండు నెలల క్రితం ఇక్కడకు వచ్చి మిర్చి కోతలలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి మిర్చి కోతలు మొదలయ్యేనాటికి వేలాది మంది వలస కూలీలు జిల్లాకు వచ్చి మిర్చి పంటను కోస్తుంటారు.

**మిర్చి కోత కాలంలో జిల్లాలో వలస కూలీల సందడి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రికార్డు స్థాయిలో లక్ష ఎకరాల వరకు రైతులు మిర్చి పంటను సాగు చేస్తున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. మిర్చిపంట సాగుచే యడం జూదం 2లో...

# బొగ్గుబావుల ప్రయివేటీకరణను...

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ను బదనాం చేయాలనే ఉద్దేశంతో దేశ ప్రధాని మోడీ అనేక జిమ్మిక్కులాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని చిన్ని భిన్నం చేయడానికి కుట్రపన్నిన బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా, రాకుండా అడుగడుగున అడ్డు తగులుతూనే ఉన్నారని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో అడ్డంగా దొరికిపోయిన బిజెపి దొంగలు వారి బుద్ధి మారక ముందే విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో మరోసారి బిజెపి కేటుగాళ్లు అడ్డంగా దొరికిపోయారని ఎద్దేవా చేశారు. ఇటీవల కాలంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రామగుండం ఏరియాలో పర్యటించిన ప్రధాని మోడీ సింగరేణి విషయంలో 51శాతం వాటా అధికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి బావుల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదని సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థలకే ఇస్తామని మాట ఇచ్చిన ప్రధాని మోడీ మాట తప్పారని, ఈ విషయంలో తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు.

**మోడీ హటావో సింగరేణి బచావో... ఎమ్మెల్యే వనమా :-**

శనివారం జరప తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్ సాక్షిగా ప్రధాని మోడీ హటావో సింగరేణి బచావో నినాధాన్ని కేంద్ర ప్రభుత్వం విని దిగివచ్చేలా ప్రతి ఒక్కరు మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే వనమా పిలుపునిచ్చారు.

**తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు: ఎమ్మెల్సీ తాతా మధు**

కేంద్రంలో నరేంద్ర మోడీ సింగరేణి బొగ్గు బావుల ప్రైవేటీకరణ విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారిందని మూడు కోట్ల తెలంగాణ ప్రజల గొంతు నొక్కే ప్రయత్నాన్ని ప్రధాని మోడీ ప్రయత్నిస్తుంటే చూస్తూ ఊరుకోమని మహాధర్నాతో సింగరేణి పరిరక్షించుకుంటామని ఎమ్మెల్సీ తాత మధు స్పష్టం చేశారు.

**తెలంగాణ ఆస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తుండు:- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట్ వీరయ్య**

సింగరేణి సమాజాన్ని సింగరేణి మనుగడను పెను ప్రమాదంలోకి నెట్టేందుకు దేశ ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ఆస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా బొగ్గు భావన ప్రైవేటీకరణను ప్రధాని మోడీ చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. కొత్తగూడెంలో జరిగే మహా ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు సింగరేణి కార్మికులు బిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు బి వెంకట్రావు, నాయకులు లకావత్ గిరిబాబు జెవిఎస్ చౌదరి, మోరే భాస్కర్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని పర్యటనను నిరసించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకీ బీజేపీ ఉన్న లింక్ ఏమిటో తేల్చాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. టి.ఎస్.పి.ఎస్.సి. ప్రశ్నాపత్రాల లీకేజికి సంబంధించి చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని విధుల నుంచి తొలగించాలని సి.పి.ఐడిమాండ్ చేసిందని మొత్తం లీకేజి వ్యవహారం పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. 30 లక్షలమంది జీవితాలకు సంబంధించిన వ్యవహారంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరించి దోషులను కఠినంగా శిక్షించి ఇటువంటి ఘటనలు పునావృత్తం కాకుండా చూడాలన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు జరిగిన తీరు పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చగా మిగులుతాయని, ఇవి పార్లమెంట్‌కు చీకటిరోజులని సాంబశివరావు తెలిపారు. ఆదానీ 13 లక్షల కోట్ల ఆర్థిక కుంభకోణానికి సంబంధించి ప్రతిపక్షాలు నిలదీయడంతోపాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేస్తుంటే దానికి సమాధానం చెప్పకపోగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్థిక అరాచక వాదులు బీజేపీలో చేరగాని పునీతులవుతున్నారని 14 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగవేసిన వారిపై ఇంతవరకు బీజేపీ ఎటువంటి చర్య తీసుకోలేదని సాంబశివరావు తెలిపారు. బీజేపీలో ఉంటే కేసులుండవని విపక్షాల్లో వుంటే ఇ.డి., సి.బి.ఐ లాంటి సంస్థలకు తప్పులు కనిపిస్తున్నాయని సాంబశివరావు తెలిపారు. దేశవ్యాపితంగా 3 వేలకు పైగా కేసులను ఇ.డి నమోదు చేసిందని అందులో 800 కేసులకు సంబంధించి షర్జిషీట్స్‌వేశారని 1, 2 శాతానికి మించి శిక్షలు వేయించలేక పోయారని ఆయన తెలిపారు. బీజేపీలోఉంటే అవినీతిపరులు కారాఅని, బీజేపీ ఉన్న అవినీతిపరులపై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

**రాష్ట్రంలో పోరాడేది మేమే :**

రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సాంశివరావుతెలిపారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉద్యోగులు రైతులు యువత సమస్య పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నార్నారు. రాష్ట్రవ్యాపితంగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ జి..ఓ నెంబర్ 58 ద్వారా రెగ్యురైజ్ చేసి పట్టాలివ్వాలని, ఇంటికి రూ.5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు పోడు భూములకు పట్టాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధి రంగాలపై దృష్టి సారించాలన్నారు. వామపక్ష సమిష్టి కార్యాచరణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో వామపక్ష ఐక్యతను మరింత పెంపొందించేందుకు క్షేత్రస్థాయివరకు సమావేశాలు నిర్వహిస్తామని సంయుక్త సమావేశం ఈనెల 9న హైదరాబాదులో జరుగుతుందని సాంబశివరావు తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్.కె.జానిమియా పాల్గొన్నారు.

# ఉత్పత్తిలో వలస కూలీ

(మొదటి పేజీ తరువాయి)



లాంటిదేనని రైతులు చెపుతుం టారు . పెట్టుబడి ఎక్కువగా పెట్టాల్సి రావడం , నీటివసతి ఉంటేనే పంటను సాగుచేసేందుకు అవకాశం ఉండడం , వైరస్ లాంటి అతిప్రమాదక రమైన చీడపీడలు పంటనాశిస్తే పంటమొత్తం నాశనమై పోయి రైతుకు తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదమున్నందున , మిర్చిపంటను రైతులు భయంభయంగానే సాగు చేస్తారు. మూడేళ్లకింద పంట సమృద్ధిగా పండినప్పటికీ కూలీల కొరతతో పంటను చేలమీదే వదిలేసిన సంఘటనలనేకం . రెండేళ్ల కింద జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మిర్చిపంటను సాగుచేసిన రైతులు, స్వల్ప సంఖ్యలో వలసకూలీల లభ్యత ఉన్నప్పటికీ స్థానికంగా కూలీల కొరతతోను , మిర్చికి మార్కెట్లో గిట్టు బాటు ధర లేకపోవడంతోను మిర్చిని కోయకుండా చేలోనే వదిలేసిన సంఘటనలు అనేకం . స్థానికంగా ఉన్న కూలీలు సరిపోకపోవడంతో పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్గడ్ , మహారాష్ట్ర , ఒరిస్సాలకు చెందిన వలసకూలీలకు ఆ సమయంలో అక్కడ కూలీపనులు దొరక్కపోవడంతో అక్కడినుండి కూలీలను ఇక్కడకు రప్పించిన రైతులు వారికి పొలంవద్దనే విద్యుత్తు , నీరు , వసతి సౌకర్యం కల్పించి మిర్చి పంటను కోయిస్తుంటారు . ఇక్కడకు వచ్చిన వలసకూలీలు సుమారు రెండు నెలలపాటు పనులు చేసుకుని తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోతుంటారు.





**మిర్చి కోయడంలో వారు నేర్పరులు :**

మిర్చి కోయడంలో వారు నేర్పరులు. వలస కూలీలు పొలాలవద్దనే మకాం ఉండడంతో వారు వేకువ ఝామునే మిర్చి కోతను మొదలు పెడతారు. మధ్యాహ్నం వరకు వాతావరణం చల్లగా ఉండడంతో ఉత్సాహంగా కోస్తారు. అనంతరం కొంత సమయం విశ్రాంతి తీసుకుని చల్లబడ్డ తరువాత సాయంత్రం తిరిగి కోత మొదలు పెడతారు. కిలోల లెక్కన కూలి కనుక రైతుకు కూడా ఇబ్బంది ఏమీ ఉండదు. కూలీ ఒప్పుకున్న రైతు పంట కోయడం పూర్తిగా అయిపోయిన తరువాతనే వలస కూలీలు వేరే రైతు చేలోకి అడుగు పెడతారు. దీంతో రైతుకు పెద్ద కష్టం లేకుండానే, పంట దిగుబడి ఇంటికి చేరుతుంది. వలస కూలీలు లేకపోతే రైతుల కష్టం చెప్పనలవి కాదని, స్థానికంగా ఉన్న కూలీల కోసం తెల్లవారుఝామునే వెతుక్కోవాలి, స్థానికంగా కూలీలు దొరకని పక్షంలో, చుట్టుపక్కల గ్రామాల్లో వెతుకులాట తప్పదని, ఒకవేళ దొరికినపప్పటికీ, వారిని నిత్యం వారి ప్రాంతాలనుండి వాహనాలు ద్వారా తరలించాలి, వారికి నిత్యం వసతి సౌకర్యం ఏర్పాటు చేయాలి. ఇలా రైతు కొంత శ్రమపడక తప్పని పరిస్థితి. కానీ వలస కూలీలు పొలం వద్దనే మకాం ఉండడం వలన రైతుకు చాలా వరకు శ్రమ తప్పుతుందని రైతులు వివరించారు. ఇది కాక స్థానికంగా ఉన్న కూలీలు, చెట్టు కాయలు పూర్తిగా కోయకుండా కొంత పంటను చెట్టుకే వదిలేస్తారని, కానీ వలస కూలీలు అలా కాకుండా,చెట్టుకున్న మొత్తం కాయలను కోసి రైతు ఇబ్బంది పడకుండా కోతలు పూర్తి చేస్తారని రైతులు తెలిపారు. వారికి పంటపొలమే ప్రపంచం. వారికి పనిచేయడం తప్ప వేరే ప్రపంచం తెలియదంటే అతిశయోక్తి కాదు.

రెండున్నరేళ్ల క్రితం ప్రపంచాన్ని కరోనా వణికిస్తున్న తరుణంలో పొట్టకూటికోసం వేలాది కిలోమీటర్లు దూరం ప్రయాణించి తాము, పొట్ట పోసుకోవడంతోపాటు, ఇక్కడ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామన్న సంగతి కూలీలకు తెలియదు. వారికి తెలిసిందల్లా కేవలం కష్టపడి పనిచేయడమే. అలా తాము మిర్చి కోతకు వందలాది కిలోమీటర్లు ప్రయాణించి ప్రాంతం కానీ ప్రాంతంలో కూలి పనులకు సిద్ధపడి వచ్చిన సందర్భంలో, కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయపెట్టిన సందర్భంలో కరోనా వ్యాప్తి చెందుతుందనే, కారణంగా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా భారత ప్రభుత్వం ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాలని నిబంధన విధించడంతో పాటు, రవాణా వాహనాల రాకపోకలు సైతం నిషేధించడంతో, దిక్కు తోచని నే పరిస్థితుల్లో, వలస కూలీలు వేలు లక్షల కొద్ది బద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇరుక్కుపోయారు. అప్పుడు కానీ ప్రభుత్వానికి వలస కూలీల ఉనికి తెలుసి రాలేదు. రాష్ట్రంలో ఎంతమంది వలస కూలీలు ఉన్నారు వారికి ప్రభుత్వ పరంగా అందించాల్సిన సౌకర్యాల గురించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా మాత్రమే వలస కూలీల ఉనికి దేశవ్యాప్తంగా, అలాగే ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నెలలు తరబడి తమ ప్రాంతాన్ని వదిలిపెట్టి కేవలం పొట్టకూటి కోసం వందల వేల కిలోమీటర్లు ప్రయాణించి పొట్ట పోసుకుంటున్న సందర్భంలో ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాలని నిబంధన వలస కూలీలకు గుబులు తెప్పించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కరోనా మహమ్మారి విజృంభణ గురించి పలువురు చెప్పుకుంటున్న సందర్భంలో, తాము తమ ఇంటికి చేరుదామా.? లేకపోతే ఇక్కడే చనిపోతామా.? అనే సందిగ్ధంలో ప్రాణాలకు తెగించి కాలినడకన వందల వేల కిలోమీటర్లు ప్రయాణిస్తూ తమ నెలవలకు చేరుకునే సందర్భంలో, స్థానిక మీడియానే కాకుండా ప్రపంచ మీడియా దృష్టిని కూడా ఆకర్షించింది. పుట్టిన ఊరు మీద మమకారం వందల కిలోమీటర్ల ప్రయాణాన్ని అధిగమించింది. వందలాది వేలాదిమంది వలస కూలీలు కాలినడకన వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి మార్గమధ్యంలో ఎంతో మంది చనిపోతున్నా సరే లెక్కచేయకుండా స్వస్థలాలకు చేరాలనే తలంపుతో వారి ప్రయాణం ప్రపంచ మీడియానే కదిలించివేసింది. వలస కూలీలకు బత్యం సరఫరా చేసే విషయంలో, లెక్కల విషయానికి వచ్చేవరకల్లా, రాష్ట్రంలో అసలు ఎంతమంది వలస కూలీలు పొట్ట పోసుకుంటున్నారే విషయం తెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఒక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుమారు 50వేల మంది వరకు వలస కూలీలు ఉన్నారనే విషయం వెలుగు చూడడంతో వలస కూలీల విషయం ప్రస్తావనకు వచ్చింది.

**వ్యవసాయ కూలీల పాత్ర:**

ఒక పరిశ్రమ నిలబడాలండే శ్రామికుల పాత్రలేనిదే ఊహించజాలం . అలాగే వ్యవసాయ రంగంలో కూడా వ్యవసాయ కార్మికుల పాత్ర ఎవ్వరూ మరవలేని సత్యం . అలాంటిది పొరుగు రాష్ట్రాలనుండి వచ్చి ఓ పక్క వారిపొట్ట పోసు కుంటూ , ఇక్కడ అభివృద్ధిలో వారి పాత్రను ఎవరూ కాదనలేరు . వేలాది మంది వలస కూలీలు కంకణ బద్ధులై, రైతు సాగు చేసిన పంటను ఇంటికి చేరవేసే క్రమంలో కీల కపాత్ర పోషించడం అనేది మామూలు విషయం కాదు . రైతు బాగుంటేనే దేశం బాగుం టుంది అనే సూత్రానికి వలసకూలీలు కీలకం అనడంలో ఎలాంటి సందేహంలేదు . వేలాది మైళ్ల దూరాన్ని దాటుకుంటూ ఇక్కడకు వచ్చే సైబీరియా కొంగలవలె వారు మిర్చి కోతలకు ఇక్కడకు రావడంతో ఇక్కడి మార్కెట్లు కూడా కళ కళలాడుతుంటాయి . స్థానికంగా వ్యాపారం పెరుగుతుంది, రైతులకు దిగుబడులు పెరుగుతున్నాయి . దీంతో ఇక్కడ అభివృద్ధిలో వారి భాగ స్వావ్యాన్ని ఎవరూ మరవకూడదు. వారు వెళ్లిపోతున్న సందర్భంలో ఇక్కడ అభివృద్ధిలో వారి పాత్రను గౌరవిద్దాం ..

# కల్లూరులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**కల్లూరు, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** మండలంలో లిటిల్ ఫ్లవర్ చర్చి ఆధ్వర్యంలో సజీవ సిలువ మార్గం ప్రదర్శన కార్యక్రమాన్ని పురవీధుల్లో తిరుగుతూ సర్వమానవాళి రక్షణ కొరకై దేవుడు ఈ లోకమును ఎంతగానో ప్రేమించి,శిలువపై తన ప్రియకుమారుని ప్రాణాలను బలిగా సమర్పించిన గొప్ప పర్వదినమైన శుక్రవారమును పవిత్ర శుక్రవారంగా జరుపుకుంటున్నామని కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ విన్సెంట్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పునీత చిన్న తేజమ్మ దేవాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధులలో యేసుక్రీస్తు పడిన శ్రమలను గుర్తుచేస్తూ, ధ్యానిస్తూ, ప్రకటిస్తూ బహిరంగ శిలువ మార్గాన్ని పురవీధులలో ప్రదర్శించారు. పురవీధుల నుండి జాతీయ రహదారిపై ఏసుక్రీస్తు అనుభవించిన 14 శ్రమల ఘట్టాలను పూర్తిచేస్తూ యాత్రను నిర్వహించారు. విచారణ పరిధిలోని 12 గ్రామాల ప్రజలు సుమారు 3000 మంది సజీవ శిలవ యాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సజీవ శిలువ యాత్రను నిర్వహించారు. యేసు క్రీస్తు పడిన పాట్లు, అనుభవించిన శ్రమలను అర్థమయ్యే విధంగా సజీవ శిలువ యాత్ర దృశ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పవిత్ర శుక్రవారాన్ని పురస్కరించుకొని శిలువను మోశారు. గత 40 రోజుల నుండి తపస్ కాల శ్రమల కాలంలో అత్యంత భక్తి, శ్రద్ధలతో క్రైస్తవులకు ఆరాధ దైవమైన ఏసుక్రీస్తు త్యాగాలకు గుర్తుగా ఉపవాస దీక్షలు చేయడం గర్వించదగ్గ విషయమని వారి భక్తికి దైవ ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాయని అన్నారు. సజీవ శిలువ యాత్రకు పేరువంచ, కప్పలబంధం, రఘునాథ గూడెం, చంద్రుపట్ల, లింగాల, తూర్పు లోకారం, పుల్లయ్య బంజర, చంధ్య తండా, గన్యా తండా, హనుమ తండా, కిష్టయ్య బంజర, గ్రామాల నుండి భక్తులు అత్యధికంగా పాల్గొన్నారు. అనంతరం సంఖ్యలను, దివ్య బల్లి పూజలను సమర్పించారు. ఏసుక్రీస్తు తిరుదేహాన్ని కల్లూరులోని విద్యానగర్, అంబేద్కర్ నగర్ ,పివి రావు నగర్ లలో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ చర్చి కన్య స్త్రీలు, ప్యారిస్ కమిటీ ,కల్లూరు జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ లూర్ద్,సహాయ గురువులు దేవదానం, మరియాదళం సభ్యులు, సంఘస్తులు, గ్రామాల ప్రజలు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో నీటి కొరత ఉండదు

**– బోరువెల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా**

**కరకగూడెం, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నీటి కొరత లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు.శుక్రవారం కరకగూడెం మండలంలోని గొల్లగూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రత్యేక నిధుల నుంచి లక్ష యాబై వేయిల రూపాయల వ్యయంతో బోరువెల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నామని ప్రతి గ్రామానికి నీరు అందించే విధంగా చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. వేసవిలో నీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఇర్ప విజయ్ కుమార్,ఎంపీటీసీ కొమరం మునేంద్ర-సురేష్,ఉప



సర్పంచు చేను సాంబయ్య,యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్,మలకం వెంకటేశ్వర్లు,ఇర్ప సత్యం,బట్ట బిక్షపతి,కుంజ లక్ష్మయ్య,మోడెం అంజయ్య,మలకం పుల్లయ్య,గ్రామ కమిటీ యూత్ ప్రెసిడెంట్ ఇర్ప కుషేలుడు,చేను వెంకటేశ్వర్లు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన అంకమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అంకమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఎంతోమంది భక్తులు భక్తిశ్రద్ధలతో మహోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, మొక్కులను చెల్లించుకుంటు గొప్ప పండగ వాతావరణంలో తిరుణాళ్ళ వైభవోపేతంగా జరుగుతుందని ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు అందాలని



ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు.

# మండలంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**కారేపల్లి, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని శుక్రవారం మండలంలొని పలుచర్చిలలొ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి పెట్రోల్ బంకుసమీపంలొని ఆర్‌సిఎం చర్చి పాస్టర్ కనపర్తి ప్రకాష్ ఆధ్వర్యంలొ సిలువ యాత్ర నిర్వహించారు. ఉదయం 10గంటలకు విలువ యాత్రను నిర్వహించి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రకాష్ మాట్లాడుతూ క్రీస్తులు సిలువ యాత్రతోనే మానవాళికి పాపవిముక్తి కలుగుతుందన్నారు. క్షమాగుణం, భాధ్యత, ప్రేమ, పాపపు ఒప్పుకోలు, దయాగుణాలు అలవరచుకోవాలన్నారు. క్రీస్తు నడిచిన మార్గంలొ నడవాలన్నారు. ఈకార్యక్రమంలొ నిర్మల స్కూల్ సిస్టర్స్ శాంతి, గ్లొరీ, రోసాల్, పెమీల, జ్యోతి, ఎన్ జ్యోతి, గ్రామ ఉపదేశకులు ప్రసాద్, బాలు, వీరభద్రం, సునీత, అనిత, వినోత, ఉమారాని, చర్చి పెద్దలు డేవిడ్, రత్తయ్య,



నాగభూషణం, మరియన్న, బి నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీను, బస్వ కుమార్, చిన్నప్ప, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ రెండో జోన్‌కు ఏప్రిల్ 30 వరకు నీరివ్వండి

**– కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించండి**

**– రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు**

**ఖమ్మం, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ రెండో జోన్ పరిధిలోని ఆయకట్టుకు ఈనెల 30 వరకు సాగునీరందించాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.రెండో జోన్ పరిధిలో మొక్కజొన్న, వరి ఇతర పంటలకు సాగునీటి అవసరం ఉందని, పంటలు ఆలస్యంగా వేయడం వలన సాగునీటి అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. వానాకాలం పంటల్లో సరైన దిగుబడి రాక రైతులు నష్టపోయారని ఇప్పుడు వేసంగిలో సాగు చేసిన పంటలకు పూర్తిస్థాయిలో నీరందిస్తే రైతులకు ఉపయోగ ముంటుందని ఆయన తెలిపారు. వాస్తవ పరిస్థితులను గమనించి ఈ నెలాఖరు వరకు సాగునీటి విడుదలకు ఆదేశాలు జారీచేయాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుతోపాటు రాష్ట్రవ్యాపితంగా చాలా ప్రాంతాలలో వరికోతలు ప్రారంభమయ్యాయని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని హేమంతరావు కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం చేస్తే రైతులు దళారులను నమ్మి నష్టపోయే ప్రమాదముందని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల కోసం ఆందోళనలు చేస్తే కేసులు పెడుతున్నారని ఇటు వంటి వైకరిని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కోదాడలో రైతులపై నమోదు చేసిన కేసులను తక్షణ ఉపసంహరించుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అధికారం యంత్రాంగం రైతులకు అండగా నిలవాలని హేమంతరావు కోరారు.

# బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ నేడు జిల్లా కేంద్రంలో మహా ధర్నా

**– తెలంగాణని ఆర్థికంగా దెబ్బతీయాలని ఈ చర్య**

**– రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**మణుగూరు, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఐటీ పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో



ఉదయం 10 గంటలకు సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించనున్న మహా ధర్నాకు బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం శ్రేణులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు, సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు వేలం పేరిట అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ధ్వజమెత్తారు, తెలంగాణకు ఆయువు పట్టు లాంటి ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని నిర్వీర్యం చేయడానికే ప్రధానమంత్రి మోది ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కేటాయించాలని చూస్తుందని ఆరోపించారు, బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు చెందుతే సింగరేణి సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బొగ్గుకు ల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి అన్నారు, కార్మికులకు అనేక హక్కులు కల్పించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్న సీఎం కేసీఆర్ సింగరేణి నీ ఎట్టి పరిస్థితులలో ప్రైవేటు పరం కానివ్వ బొమనీ చెప్పారని పేర్కొన్నారు.

# అంకమ్మ తల్లిని దర్శించుకున్న మట్టా దంపతులు



**సత్తుపల్లి, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం పరిధిలోని బేతుపల్లి గ్రామం బేతుపల్లి శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ, ఆ అమ్మ వారి చల్లని చూపు ప్రజలందరి వైపు ఉండాలి అని కోరుకున్న మట్టా దంపతుల అనంతరం ఆలయ కమిటీ వారు మట్టా దంపతులను ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమం లో నాయకులు దొడ్డా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ వారు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముమ్మర ఏర్పాట్లు

**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో ఈ నెల 11 వతేదీన జరిగే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతన్నాయని మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చీమలపాడులొ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను మండల పార్టీ శ్రేణులతొ కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ ఇప్పటికే పేరుపల్లి, మాణిక్యారం గ్రామాలలొ ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతంగా నిర్వహించుకున్నామని, 11వ తేదీ చీమలపాడులొ జరగబోయే ఆత్మీయ సమ్మేళనం అంతకుమించి ఉంటుందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలొ చీమలపాడు, తొడిదలగూడెం, రేలకాయలపల్లి, గేట్ రేలకాయలపల్లి, జైత్రాం తండా, పాటిమీదిగుంపు, టేకులగూడెం, బాజుమల్లాయిగూడెం, బొటితండా, నానునగర్ తండా గ్రామాల కార్యకర్తలు, నాయకులు, బిఆర్ఎస్ అభిమానులు పాల్గొంటారన్నారు. ఇప్పటి వరకు .జరిగిన ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేసినప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, చీమలపాడు సమ్మేళనం సైతం భారీవిజయవంతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలొ మండల పార్టీ



ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎంపిపి మాళోత్ శకుంతలకిశోర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు బాణోత్ కుమార్, బాణోత్ శంకర్, ఎంపిటిసి ధారావత్ పాండ్యా నాయక్, సోసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నామయకులు ముత్యాల సత్యనారాయణ, తొటకూరి పిచ్చయ్య, దాచేపల్లి కృష్ణారెడ్డి, అజ్మీరా వీరన్న, అడపా పుల్లారావు, ముత్యాలరావు, రమేష్, పంతులు, చందర్, మండల మీడియా కన్వీనర్ రాంకిశోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వ విప్ రేగా

**కరకగూడెం, ఏప్రిల్ 7 (మనం న్యూస్):**
కరకగూడెం మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఇర్ప నాగేశ్వరరావు కుమారుడు ఇర్ప శ్యామ్ ప్రతాప్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం బాధితుడి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరామర్శించి,శ్యామ్ చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం చేశారు.కార్యకర్త కుటుంబానికి భవిష్యత్తులో తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఇర్ప విజయ్ కుమార్,ఉప సర్పంచు చేను సాంబయ్య,ఎంపీటీసీ కొమరం మునేంద్ర-సురేష్,సీనియర్ నాయకులు ఇర్ప సత్యం,మలకం వెంకటేశ్వర్లు,పాయం రాజబాబు,యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్,బట్ట బిక్షపతి,మండల నాయకులు పెద్ద రామలింగం,యలిపెద్ది శ్రీనువాసు రెడ్డి,చొప్పాల సర్పంచు ఉప సర్పంచు బోడ



ప్రశాంత్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రామటెంకి పూర్ణచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

## – సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :**
సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శనివారం అనగా 8వ తారీఖు నాడు సింగరేణి ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ మహా ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రేపు కొత్తగూడెంలో జరగనున్న ధర్నా ను విజయవంతంగా చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం, సత్తుపల్లి సింగరేణి యూనియన్ నాయకులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయం నందు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పాన్ని దెబ్బతీసేందుకే కేంద్రం కుట్ర చేస్తూ తెలంగాణలోని సత్తుపల్లి బ్లాక్ -3, శ్రావణపల్లి, పెనగడప గనుల వేలం కోసం నోటిఫికేషన్ ఇచ్చిందని, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా



సింగరేణికి నేరుగా బొగ్గు గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రేపు కొత్తగూడెంలో మహాధర్నాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు.

# కేవీఆర్ హాస్పిటల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**మధిర, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :**
మధిర పట్టణంలోని కెవిఆర్ హాస్పిటల్ నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మధిర మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి. ధీరజ్ కుమార్ ఆదేశాల మేరకు న్యాయ చైతన్య అవగాహన సదస్సు నిర్వహించనైనది. ఈ సదస్సులో ఆరోగ్యపరమైన, న్యాయపరమైన విషయాల పట్ల రోగులకు కెవిఆర్ హాస్పిటల్ డాక్టర్ కె.రాంబాబు, న్యాయవాదులు గంధం శ్రీనివాసరావు, పుట్టా శ్రీనివాసరావు లు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన ఆహార పదార్థాలను తినాలని చెప్పారు. ఆరోగ్యపరమైన ఇబ్బందులు కలిగితే సకాలంలో డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవా అధికార సంస్థ అధికారి



సూర్యనారాయణ, మహిళా మండలి సభ్యురాలు సుజాత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలకు ఇళ్లు కూలిపోయి నిరాశ్రులైన వారిని అధికారులు ఆదుకోవాలి

## – డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** ఇటీవల కురిసిన వర్షాల వలన ఇళ్లు కూలిపోయి నిరాశ్ర యులైన బాధితులను వెంటనే ఆదుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు.వర్షాల వలన స్థానిక అల్లూరి సెంటర్ కేఎస్ పి రోడ్ ప్రక్కనగ కేటీపీఎస్ గోడ కూలిపోయి,చెట్లువిరిగి పడి 8 నివాస గృహాలు,షెడ్లు కూలిపోయి నిరాశ్రయులయ్యారు.శుక్రవారం అల్లూరి సెంటర్ వద్ద కొత్వాలతో పాటు ఆర్ఎస్ నాయకులు వై,రమణమూర్తి నాయుడు కలిసి భాదితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల స్థానిక తహసిల్దార్ రంగప్రసాద్ మరియు మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ లతో ఫోన్లో మాట్లాడారు. అధికారులు వెంటనే నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవాలని కోరారు. కడుబీదవారైనందున, తినడానికి తిండి లేనందున వారికీ బియ్యం,నిత్యావసర వస్తువులు పంపిణి చేయాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వై రమణమూర్తి నాయుడు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

## – అవగాహన లేమి అతివేగంగా వాహనాలు నడపరాదు

## – ఎస్ఐ రతీష్, అరుణ్



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :**
ఆళ్లపల్లి ఎస్ఐ రతీష్, అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో వాహనదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు సరైన పత్రాలు, లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలని ముగ్గురితో వాహనాలను నడపకూడదని మద్యం సేవించి వాహనాలు నడిపరాధని, అవగాహన లేమితో అతివేగంగా వాహనాలు నడిపడంవల్ల ప్రమాదాలు జరిగి అనేక కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని అన్నారు, వాహనదారులు చట్ట ప్రమాణాలు పాటించాలని చట్టన్ని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి పోలీస్ సిబ్బంది ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన ఎంపీటీసీ, ఉప సర్పంచ్

**మధిర, ఏప్రిల్ 7 (మనం న్యూస్):**
మధిర మండలం విద్యానగర్ (మాటూరు) గ్రామపంచాయతీకి చెందిన షేక్ బాజీ కి నూతన రేషన్ డీలర్ షాప్ మంజూరైనది. నూతన రేషన్ షాప్ ను శుక్రవారం మాటూరు ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు మరియు ఉప సర్పంచ్ కాశి కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పేదలకు అండ ఎర్ర జెండా...

**– రూరల్‌లో తమ్మినేని విస్తృత పర్యటన...**
**– పలువురికి పరామర్శ...**
**– ఇటీవల మరణించిన వారికి నివాళి...**



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** పేదలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో తమ్మినేని వీరభద్రం శుక్రవారం కాన్వాయ్ తో విస్తృత పర్యటన చేశారు.ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడారు.కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు.మోడీ అధికారం చేపట్టిన 9 ఏళ్లలో దళితులపై,గిరిజనులపై,అట్టడుగు వర్గాలపై దాడులు, అత్యాచారాలు,హత్యలు పెరిగాయని విమర్శించారు.మనువాద సిద్ధాంతాన్ని మరోసారి ప్రవేశపెట్టేందుకు బిజెపి విశ్వప్రయత్నం చేస్తుందన్నారు.కులాల,మతాల మధ్యన చిచ్చుపెట్టి తన పబ్బం గడుపుకుంటోందని అన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ అధికారం చేపట్టి తొమ్మిదేళ్లయిన 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా కనీసం కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు.బిజెపిని ఓడించేందుకు దేశవ్యాప్తంగా లౌకిక శక్తులతో చేతులు కలుపుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో సిపిఎం,సిపిఐ కలిసి పోటీ చేస్తాయని అన్నారు.తెలంగాణలో జరుగుతున్న వరుస పేపర్ లీకేజ్ ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అనంతరం మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గుంజా సీత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కామంచికల్లు గ్రామంలో ఇటీవల మృతి చెందిన నువ్వుల కాంతమ్మ,తొండల రాములమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.సిపిఐ నాయకుడు కనకండ్ల అయోధ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మంగళ గూడెం గ్రామంలో రాయల పద్మ,గోకినపల్లి నాగయ్యలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కస్నాతండా గ్రామంలో ఇటీవల మరణించిన అవిరేణి శిరీష చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గూడూరుపాడు గ్రామంలో కొత్తకొండ రామయ్యను పరామర్శించారు. ఎం.వెంకటాయపాలెంగ్రామంలో వేగినాటి వెంకటనారాయణ,నాగండ్ల సుదర్శన్ లను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇటీవల మృతి చెందిన మాదాల నాగేశ్వరరావు,ఏపూరి సతీష్ ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సుందరయ్య నగర్ లో నిర్మించిన సీపీఎం పార్టీ దిమ్మెను ఆవిష్కరించి మాట్లాడారు.పెద్దతండా గ్రామంలో మూడ్ బాను బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.దోమకొండ రామనాథంను పరామర్శించారు. జలగం నగర్ లో ఇటీవల మృతి చెందిన కొమ్ము ధనుష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయుడుపేటలో ఇటీవల మృతి చెందిన కంటూ వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయుడుపేటలో సిపిఎం సీనియర్ నాయకుడు లింగాల వెంకటనారాయణను పరామర్శించారు.ఏదులాపురం గ్రామంలో తమ్మనబోయిన వీరమ్మ,పొన్నెకంటి వెంకయ్య ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఇటీవల గాయపడ్డ చెరుకుపల్లి బాబు,అరేంపుల భవానీలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సత్యనారాయణపురంలో ఇటీవల మృతి చెందిన మాకబోయిన రేణుక చిత్రపటానికి నివాళులర్పించారు. గొల్లగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న మామిండ్ల రామిరెడ్డి,ఉరడీ కళింగ రెడ్డి లను పరామర్శించారు.ఇటీవల మృతి చెందిన గోపిదేశి సుక్కభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుర్రాల పాడు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బుర్ర వెంకటేశ్వర్లు,మద్దులపల్లిలో నల్లుపునేని అప్పారావు దంపతులను పరామర్శించారు.పొన్నెకల్లులో కత్రం భద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్,మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్,మండల ఇంచార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు పి.మోహన్ రావు,పి.సంగయ్య,నందిగామ కృష్ణ,తోట పెద్ద వెంకట రెడ్డి,వై.ప్రసాద్ రావు,తమ్మినేని వెంకట్రావు,సిద్దినేని కోటయ్య,కొప్పుల రామయ్య, పుచ్చకాయల నాగేశ్వరరావు,భూక్య నాగేశ్వరరావు,యండపల్లి వెంకట రామయ్య,వల్లమూడి నాగేశ్వరరావు, జాలారు సంగయ్య,తాటి వెంకటేశ్వర్లు,మునగాల లాల్ బాబు,పెంట్యాల నాగేశ్వరరావు, వేగినాటి వెంకటేశ్వర్లు,వరగాని మోహన్ రావు,సీపీఐ నాయకులు హనుమంతు రాము,సిద్దినేని కర్ణ కుమార్,తొండల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ మాటలు నమ్మితే నట్టేట మునిగినట్టే

**– ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మధు**

**మధిర, ఏప్రిల్ 7 (మనం న్యూస్):**
మధిర పట్టణంలో కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ మాయమాటలు చెబుతూ నారాయణ స్కూల్ యాజమాన్యం ఈ విద్యా సంవత్సరం మరో కొత్త నాటకంతో ప్రజల్లోకి వస్తుంది. విద్యార్థులు తల్లిదండ్రులు చాలా జాగ్రత్త వహించి తమ పిల్లల భవిష్యత్తుపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వడ్రణపు మధు విజ్ఞప్తి చేశారు. నారాయణ ఈ టెక్నో స్కూల్ పేరుతో, నారాయణ ఐఐటి, మెడికల్, ఎన్ టి ఎస్ సి, ఒలంపియాడ్ , బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ పేరుతో సంవత్సరాల తరబడి ప్రచారం చేసుకుంటూ ,స్కూల్ యాజమాన్యానికి భువనగిరి నారాయణ కి మధ్య వివాదం వచ్చినప్పుడు ప్రతిసారి స్కూల్ నుండి విద్యార్థులను బయటకు పంపి స్కూలుకు తాళాలు వేసిన సంగతి మధిర ప్రజలకు తెలుసునని,పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ అనుమతి లేని బస్సులు నడుపుతూ ఆర్టీవో చేత పనిష్మెంట్ తీసుకున్న విషయం మధిర ప్రజలకు తెలుసునని,ప్రతి సంవత్సరం బోధన సిబ్బందిని మార్చడం బోధనలో నాణ్యతలేమిని తెలియజేస్తుందని అన్నారు.అధ్వానంగా స్కూల్ పరిసరాలు ఉన్నాయన్నారు.నారాయణ విద్యాసంస్థలు చదివిన విద్యార్థులు తమ చదివిన సర్టిఫికెట్స్ కోసం నాన్నయాతన పడ్డారని విద్యాసంస్థ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన తల్లిదండ్రులు చేసేదేమీ లేక విద్యార్థి సంఘాల్ని పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించిన విషయం తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని అన్నారు.నిరంతరం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నారాయణ స్కూల్లో చేర్పించి తమ పిల్లల విలువైన భవిష్యత్తును ప్రమాదంలో పడి వేయొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తప్పుడు ప్రచారాలతో కరపత్రాలను పోస్టర్లను బ్రోచర్లను తయారుచేసి ప్రచారం నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. తప్పుడు ప్రచారాలు మానుకోకుండా ఉంటే ప్రత్యక్ష ఆందోళనకు ఎస్.ఎఫ్.ఐ సిద్ధమవుతుందని వడ్రానపు మధు తెలియజేశారు.




## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శుక్రవారం నాడు సింగరేణి అధికారులు, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తో కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మౌలిక సదుపాయాల కల్పన కోసం అభివృద్ధి పనుల కోసం సింగరేణి సిఎస్ఆర్ నిధుల నుంచి సుమారు 52 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, తొలిత కార్యక్రమానికి విచ్చేసిన వారికి సింగరేణి అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశ ఏర్పాట్ల పరిశీలన



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఈనెల 9వ తేదీన జరిగే నేలకొండపల్లి మండల స్థాయి ఆత్మీయ సమ్మేళన సమావేశ ఏర్పాట్లను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశీలించిన ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు ఓ.శ్రీనివాస్ రెడ్డి నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ సూడ డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి జడుపుల వెంకటేష్, మండల నాయకులు నంబూరి సత్యనారాయణ అనగాని నరసింహారావు పేరళ్ల గాంధీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్



**మధిర, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** మధిర మండలంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పలు చర్చలలో ఘనంగా క్రిస్టియన్ సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ లో హోసన్న ప్రార్దన మందిరం లో గుడ్ ఫ్రైడే సందర్భం ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని క్రీస్తు పాపులకొరకు ప్రాణం పెట్టిన మహనీయుడు అని క్రీస్తు బోధనలను అనుసరించాలి అని ఈ ఉపవాస రోజులలో ఉపవాసం ఉన్న భక్తుల, క్రైస్తవ సోదరులకు యేసుక్రీస్తు చల్లని దీవెనలు ఉండాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## గుండెపోటుతో సిపిఐ సీనియర్ నాయకుడు అయోధ్య మృతి



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 7 మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కొనకొండ్ల అయోధ్య(92) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యున్నతికి అయోధ్య చేసిన కృషిని కొనియాడారు ఆయన మృతి పార్టీకి కుటుంబానికి తీరని లోటుగా అభివర్ణించారు ఆ కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ జమ్ముల జితేందర్ రెడ్డి,సర్పంచ్ బండి ఉపేందర, నాయకులు బొప్పి గాంధీ, ఎస్ కె షాని, పల్లె నరసింహారావు, అన్నగాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మహోద్యమం

- బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- సింగరేణి తెలంగాణా గుండెకాయ
- తెలంగాణా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిస్తాం
- ప్రధాని మాటకే దిక్కులేకపోతే ఎలా?
- పార్లమెంట్ సాక్షిగా కేంద్రం అబద్దాలు
- మహాధర్నాలను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, ఏప్రిల్ 7 (మనం బ్యూరో) :** సింగరేణి ప్రైవేటీకరణ పై కేంద్రం వెనక్కి తగ్గకపోతే తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో మరో మహోద్యమాన్ని లేవదీస్తామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలోని సత్తుపల్లి బ్లాక్ – 3, పెనగడప,శ్రావనపల్లి గనులను వేలం వేసేందుకు ఇచ్చిన నోటిఫికేషన్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సింగరేణి కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.2022,నవంబర్12న రామగుండం పర్యటన సందర్భంలో ప్రధాని మోదీ సింగరేణిని ప్రైవేటీకరించమని మాట ఇచ్చి ,ఇప్పుడు తప్పారని అన్నారు. ప్రధాని ఇచ్చిన మాటకే దిక్కులేకపోతే ఎలా అని నామ ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు గనుల వేలం గురించి తాను పలుమార్లు పార్లమెంట్ లో పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఈ విషయమై కేంద్రంపై ఎన్నోమార్లు వత్తిడి తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణి బ్లాకులను ప్రైవేటీకరించడం లేదని పార్లమెంట్ సాక్షిగా గతంలో లికితపూర్వకంగా తెలిపిన కేంద్రం మళ్ళీ మాట తప్పి, వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణా కొంగుబంగారమైన సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని అన్నారు. ఈ విషయంలో ఎంతదాకైనా వెళతామని తెలిపారు. కేంద్రం కుట్రలను ఎండగడుతూ ఉద్యమిస్తామన్నారు. లాభాల్లో నడుస్తున్న సింగరేణి ని కావాలనే నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర పన్నిందని నామ ధ్వజ మెత్తారు. వేలానికి పెట్టిన బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని ఎప్పటి నుంచో అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్న కేంద్రానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.సింగరేణి అంటే తెలంగాణా గుండెకాయని, దాని జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు .రాష్ట్ర థర్మల్ పవర్ లో సింగరేణిది కీలక పాత్ర ఉందన్నారు.24 గంటలూ నాణ్యతతో ఇస్తున్న విద్యుత్ సరఫరాను అడ్డుకునే కుట్రలో భాగంగానే సింగరేణి బొగ్గు



గనుల ప్రైవేటీకరణకు కుట్ర పన్నారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా శనివారం జరిగే మహాధర్నా లను విజయవంతం చేయాలని నామ నాగేశ్వరరావు ప్రజలకు, కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. బొగ్గు గనుల వేలం నిలుపుదల చేయాలని నామ కోరారు.

# పడమటి నరసాపురంలో భూ వివాదం..!

- **–ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా లెక్క చేయకుండా భూ స్వాధీనం**
- **– పోలీస్ ఉన్నతధికారులకు భూ బాధితులు పిర్యాదు**
- **– ఆత్మహత్యే గతి అంటున్న నిరుపేద భూ భాదితులు**

**కొత్తగూడెం/ జూలూరుపాడు, ఏప్రిల్ 7 (మనం ప్రతినిధి) :** భద్రాద్రిజిల్లా జూలూరుపాడు మండలపరిధిలోని పడమటి నరసాపురం గ్రామంలోని భూ వివాదం చిలికి చిలికి గాలి వానగా మారి ఆత్మ హత్యే గతి అంటున్న భూ భాదితులు, బాధితులు తెలిపిన వివరాలమేరకు పడమటి నరసాపురం గ్రామ నివాసి అన్నవరపు రామారావు. 161 సర్వే నెంబర్ లో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండగా, ఆ భూమిని ఆక్రమించుకోడానికి గత కొంతకాలంగా అతని తమ్ముడైన అన్నవరపు సత్యనారాయణ నిత్యం గొడవలు పడుతూ తాను బిజెపి జాతీయ నాయకుడిన్ని అంటూ భయభ్రాంతులకు గురిచేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేసేవాడని, ఈ క్రమంలోనే రామారావు మానసికంగా కుంగిపోయి గుండెపోటుతో మరణించాడని అన్నవరపు రాజ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. సత్యనారాయణ తన పేరుమీద వున్న భూమిని వేరే వాళ్లకు అమ్ముకొని, అమ్మిన తన భూమికి బదులుగా చనిపోయిన తన అన్న రామారావు భూమిని అప్పజెప్పాడని ఆమె వాపోయింది. తమ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయించి భూమిని ఆక్రమించుకున్న విషయం తెలుసుకుని వెళ్లి మా భూమిలోకి ఫెన్సింగ్




ఎందుకు వేశారు ఇది మా భూమి అని కోర్ట్ ఇంజెక్షన్ ఆర్డర్ కూడ ఉందని నిలదీసిన తమపై కేసులు పెట్టించిన సత్యనారాయణ తనకు రాజకీయ పలుకుబడి ఉందని రాష్ట్ర స్థాయిలో పోలీసులు నాకు తెలుసు నేను తలచుకుంటే మీకు పుట్టగతులు లేకుండా చేస్తానని బెదిరిస్తున్నారని అన్నవరపు రాజ్యలక్ష్మి తెలిపారు. ఆయన బెదిరింపులకు తట్టుకోలేక స్థానిక పోలీసులకు, ఉన్నత అధికారులకు పిర్యాదు చేసినా న్యాయం జరగడం లేదని, మా కుటుంబానికి చావు తప్ప మరో మార్గం కనిపించడం లేదని రామారావు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ నందు ఫ్రిజ్ ప్రారంభించిన డీఎం దేవదానం

**మధిర, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఎండి సజ్జనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్ ప్రయాణికుల సౌకర్యార్థం వేసవి తాపం దృశ్య చల్లని త్రాగునీరు అందించే దానిలో భాగంగా మినరల్ వాటర్ తో కూడిన చల్లని త్రాగునీటిని అందించేందుకు ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మధిర డిపో పరిధిలోని వైరా , తల్లాడ మధిర ఆర్టీసీ బస్ స్టాండ్లకు ఫ్రిజ్ ను ఏర్పాటు చేసేదానిలో భాగంగా శుక్రవారం మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదనం ఫ్రిజ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం దేవానందం మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనర్ ఫ్రిజ్లను ఏర్పాటు చేయించడం ఎంతో శుభ పరిణామం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హెడ్ ముత్యాల రావు, బి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్స్, కండక్టర్లు, డ్రైవర్లు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.



## ఏసు క్రీస్తు మార్గాన్ని సర్వ జనులు గుడ్ ఫ్రైడే సందర్భంగా పాటించాలి



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ఆర్.సి.యం చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చి ఫాదర్ అంతోని ఆధ్వర్యంలో సిలువ మార్గాన్ని మార్గాన్ని ప్రారంభించారు. ఫాదర్ సిలువలు మోసి సిలువ యాత్రను కొనసాగిస్తూ ఏసుక్రీస్తు మార్గాన్ని ఈ లోకంలో ఉన్న సర్వజనులు పాటించాలని ఫాదర్ సూచించారు.

## అభివృద్ధి పనులతోనే గ్రామానికి గుర్తింపు



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలలోని తల్లంపాడు గ్రామంలో మండల పరిషత్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలతో సైడ్ నిర్మాణ శంకుస్థాపన చేసిన ఎంపీపీ బెల్లం ఉమా ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ఖమ్మం రూరల్ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ , సూడా డైరెక్టర్ గుడా సంజీవ రెడ్డి , మండల వైస్ ఎంపీపీ దర్గయ్య ,రెంటాల ఆనంద్ , శంకర్ రావు , ముత్యం కృష్ణరావు ,జరపుల లక్ష్మణ్ నాయక్, కొమరాబత్తిని మురళి, వెంకటేష్, బాలు,నరేష్ ,స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంకమ్మ జాతరలో భారీ అన్నదాన కార్యక్రమం

**– ప్రారంభించిన రాయల, కొత్తూరు ఉమామహేశ్వరరావు**



**తల్లాడ, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం అంకమ్మ తిరుణాళ్ళ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం . మూడవరోజు శుక్రవారం దాతల సహకారంతో భారి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు..ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు,జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు₹ లు హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు ..అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఏకమై అంకమ్మ తిరుణాళ్ళ ఇంత వైభవంగా నిర్వహించడం నిజంగా అభినందనీయమని ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరిస్తు, ప్రజలను సమన్వయం చేస్తూ విధి నిర్వహణలో దీక్షతో పనిచేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు అభినందనీయుడని అన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసినారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు కమిటీ సభ్యులు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గా ఎన్నికై మొదటిసారిగా గ్రామానికి విచ్చేసిన కొత్తూరు ఉమామహేశ్వరరావు ను శాలువాలు కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డశ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ దొడ్డ నిర్మల,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,రామానుజవరం సర్పంచ్ శీలం కోటిరెడ్డి, బిల్లుపాడు ఎంపిటీసీ రుద్రాక్ష బ్రహ్మం,సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు,యువజన నాయకులు ధూపాటి నరేష్ రాజు,నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,కోవెల కృష్ణయ్య,దిరిశాల శ్రీనివాసరావు,దిరిశాల వెంకటయ్య,దుగ్గినేని సత్యనారాయణ,రాయపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**కల్లూరు, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** పట్టణ ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం 6 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామపం చాయతీ కార్మికురాలు కాకాటి ధనమ్మ మరణించింది. వివరాల ప్రకారం గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బందిగా రోజువారి నిర్వహించే విధుల్లో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి చెత్తను సేకరిస్తూ, రోడ్డు దాటుతున్న క్రమంలో వేగంగా వస్తున్న మారుతి 800 ఏపీ 29 ఏ ఏ 5450 నంబర్ గల కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఆమె తలకు బలమైన గాయాలయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స నిర్వహించి 108 వాహనం ద్వారా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా ఆమె మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ సంఘటన విషయమై కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి సర్కార్‌పై జంగు సైరన్...

**– నేడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కొత్తగూడెం నందు మహా ధర్నా కార్యక్రమం.**
**– వేలం వేయకుండా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలని డిమాండ్..**
**– కోల్ బెల్ట్ ఏరియా ఎమ్మెల్యేలతో కొత్తగూడెంలో మహా ధర్నాను విజయవంతం చేయండి..**
**– ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్**

**ఇల్లందు, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :**

ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ విడుదల చేసిన పత్రికా ప్రకటన లో వారు తెలిపిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం లోని బిజెపి ప్రభుత్వం సింగరేణి ని పూర్తిగా ప్రైవేటీకరించి చేతులు దులుపుకోని కుట్రలు పన్నుతున్న బిజెపి పార్టీకి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరి ప్రియ నాయక్ ఆదేశాల మేరకు పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పిలుపు మేరకు రేపు అనగా తేదీ 08-04-2023 నాడు కొత్తగూడెం కేంద్రంలో నిర్వహించబోయే మహా ధర్నా కార్యక్రమానికి సింగరేణి కార్మికులతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మహాధర్న కార్యక్రమంలో పాల్గొనాలని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు.. కావున ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కొత్తగూడెం నందు జరగబోయే మహాధర్న కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయగలరు..



# క్రీస్తు చూపిన మార్గము ప్రపంచానికి అనుసరణీయం

**– గుడ్ ఫ్రైడే వేడుకలలో ఎమ్మెల్యే రాములు నాయక్**

**కొణిజర్ల, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ఘనంగా జరుపుకుంటారు.దీనిలో భాగంగా గుడ్ ఫ్రైడే ను కొణిజర్ల మండలం వ్యాప్తంగా గ్రామ గ్రామాన శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా స్థానిక వైరా శాసనసభ సభ్యులు రాములు నాయక్ మండలం లోని గుబ్బ గుర్తి గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై క్రిస్తు సిలువను మోసి యేసుక్రీస్తు త్యాగాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం మామవాళికి యేసుక్రీస్తు చూపిన మార్గంలో ఆయన బోధలు ప్రకారం నడుచుకొని, ప్రతీ వక్కరూ ప్రేమ, శాంతి, సమాధానం,దయా గుణాలను అలవర్చుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రోశాన్ బేగ్,వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రత్నం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు దొడ్డపనేని రామారావు, సుడా డైరెక్టర్ బండారు కృష్ణ, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దావా విజయ్,జెడ్పి కోఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, వైరా బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మద్దెల రవి, పల్లిపాడు శివాలయం చైర్మన్ ఏనుగంటి కృష్ణ,నాయకులు లకావత్ దేవేందర్, సొందు, తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ కాల్వలో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని మృతదేహం లభ్యం





**కొణిజర్ల, ఏప్రిల్ 7 (మనం న్యూస్):**

సాగర్ కాల్వ లో గుర్తుతెలియని మృతదేహం కొట్టుకొచ్చిన సంఘటన శుక్రవారం కొనిజర్ల మండలంలో చోటు చేసుకుంది.వివరాలలోనికి వెళితే కొణిజర్ల మండలంలోని విక్రమ్ నగర్ నుండి ఎల్లన్న నగర్ కు వెళ్లే సాగర్ కాల్వలో గుర్తు తెలియని మృత దేహాన్ని శుక్రవారం అటుగా వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన స్థానికులు చూసి అనంతరం స్థానిక కొణిజర్ల పోలీసు వారికి సమాచారం అందించగా వెంటనే ఎస్ఐ శంకర్ రావు సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి బయటకు తీయించి కేసు నమోదు చేసి అనంతరం మృదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీ లో భద్రపరిచామని తెలిపారు.మృతుని ప్రాథమిక వివరాలు వయసు సుమారు 45-50సంవత్సరాలు ఉంటాయని, ఎత్తు ఐదు అడుగుల ఆరు అంగుళాలు ఉన్నాడని, మృతుడు ధరించిన దుస్తులు లైట్ బ్లూ రంగు నల్లని గీతలు కలిగిన హాఫ్ హ్యాండ్స్ చొక్కా, తెలుపు రంగు నైట్ ప్యాంటు, ఫ్రీమేన్ కంపెనీ ఫుల్ డ్రాయర్ ధరించి, మూడు రంగులు గల రెండు పేటల మొలదారం, శరీరంపై జంజం,వెంట్రుకలు లేకుండా గుండు కలిగి ఉన్నాడని మృతునికి సంబందించిన కుటుంబ సభ్యులు,బంధువులు లేకా గుర్తించినవారు ఎవరికైనా వివరాలు తెలిస్తే స్థానిక కొణిజర్ల ఎస్ఐ శంకర్ రావు ని సంప్రదించాలని తెలిపారు.

## ఇఫ్తార్ విందును ప్రారంభించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :**

పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో గల మస్జీద్ ఐషా నందు విజయ సాయి ద్యాన మందిర్ ట్రస్ట్ భాద్యులు వీరిశెట్టి సురేష్,పి.వి. కృష్ణారావు,రామిశెట్టి కృష్ణల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును జిల్లా గ్రందలాయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు,పట్టణ పార్టీ అద్యక్షుడు రఫీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తూరు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అతి పవిత్రంగా ఉపవాసాలు ఆచరించిన ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందును హిందు సోదరులు ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందని,మతసారస్యానికి ప్రతీక మన తెలంగాణని కొనియాడారు.ముస్లీం సోదరులకు ముందస్థుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదర్ అబ్దుల్లా, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కార్యదర్శి హమీద్,కోశాదికారి యాకూభ్ పాషా ,ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## పిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ పెందుర్తి రవికి మాతృవియోగం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :**

నేలకొండపల్లి మండలంలోని భైరవనపల్లి గ్రామానికి చెందిన పిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ పెందుర్తి రవికి శుక్రవారం మాతృవియోగం కలిగింది. అమెరికాలో ఉంటున్న ఆయన మాతృమూర్తి పెందుర్తి సుగుణమ్మ (92) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధప డుతూ మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెందుర్తి రవి తన తండ్రి పెందుర్తి మధుసూదన్ రావు ట్రస్టు (పిఎంఆర్) ట్రస్ట్ పేరుతో భైరవునిపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలలో విస్తృతమైన సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు. స్థానిక పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను, మౌలిక వసతులను కల్పించడంతోపాటు ప్రతి ఏటా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు వారికి నచ్చిన కార్పొరేట్ కాలేజీలలో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో నాక్ సెంటర్ పేరుతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, నిరుద్యోగులకు ఇతర వృత్తి పనులకు సంబంధించి శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. మాతృమూర్తి పెందుర్తి సుగుణమ్మ సలహాలు సూచనలతో కుమారుడు రవి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తూ సాగుతున్న నేపథ్యంలో మిత్రుడు రవి తన మాతృమూర్తిని కోల్పోవడం బాధాకరమని పిఎంఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎస్.వి.ఆర్ పురుషోత్తమరావు, బాధ్యులు విజయ్ కుమార్, ఎస్ నాగార్జున అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుగుణమ్మ ఆశయ సాధనలో భాగంగా పీఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు వారు తెలిపారు.

# పాలేరులో సిపిఎం పోటీ చేయడం ఖాయం

## బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటిమీద బుడగలే
## మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న అధికార పార్టీ...
## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే అది వామపక్షాలతోనే సాధ్యపడుతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తించాలని అనవసరంగా కమ్యూనిస్టు పార్టీలపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పాలేరు నుండి పోటీ చేయడం ఖాయమని పాలేరులో సిపిఎం పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు అని ఆయన అన్నారు ప్రస్తుతం అధికారంలోని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అని చెప్పి కొంతమంది లోకల్ ప్రతినిధుల పోకడాలతో ఆ సంక్షేమ పథకాలు అందట్లేదని ఆ విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని పాలేరు నియోజకవర్గంలో భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో ఎన్నో చెరువులకు నీళ్లు అందట్లేదని ఆ చెరువులకు నీళ్లు అందించాలని వారు కోరారు. అనంతరం ఎప్పటి నుంచి ఎదురుచూస్తున్న రైతుల రుణమాఫీ మాఫీ చేయాలని కోరారు మండల వ్యాప్తంగా అంగన్వాడి పాఠశాల భవనాలను శిథిలావస్థలో ఉండటంతో ఆ స్థానంలో కొత్తగా భవనాలు నిర్మించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద గ్రామపంచాయతీలను తండాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించి ఆ గ్రామపంచాయతీలు అద్దె భవనాలలో గ్రామ పంచాయతీలు ఉన్నాయని వాటికి వెంటనే నూతన భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం వివిధ బ్యాంకుల్లో ఉన్న రైతుల ఖాతాలకు బ్యాంక్ అధికారులు పెండింగ్లో నా అప్పులను చూపిస్తూ పెన్షన్లను ఓల్ లో పెట్టడం ద్వారా పింఛన్లు తీసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక నిధులు నియామకాలు పేరుతో సాధించుకున్న తెలంగాణలో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి ఫలాలు అందరికీ దరిచేరట్లేదని ఆయన అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి దళిత బంధు డబల్ బెడ్ రూమ్ ఇల్లు రుణమాఫీ వెంటనే చేయాలనే అనుకోరారు. రేపటినుండి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రతి గడపకు వెళ్లి బాధిత కుటుంబాల్ని పరామర్శిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు అంగిరేకుల నరసయ్య వేగినాటి వెంకట్రావు మండల నాయకులు బింగ్ రమేష్ వర్షపొంగ వీరన్న దాసరి మహేందర్ తుళ్లూరు నాగేశ్వరరావు పప్పుల ప్రసాద్ నాగటి సురేష్ దొండేటి నిర్మల్ రావు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కుల, మత బేధాలు వదిలి దాన గుణాన్ని అలవర్చుకోవాలి

## టీడీపీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్ రావు



**కొణిజర్ల ఏప్రిల్ 7(మనం న్యూస్ ):** ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో,ఏప్రిల్ మాసంలో ముస్లిం లు పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ యొక్క రంజాన్ మాసంలో నెలవంక కనపడ్డ రోజునుండి ముస్లిం లు ఉపవాస దీక్ష ను భక్తి శ్రద్ధలతో, నిష్టగా ఉండి మాసం చివరి రోజున పండుగను జరుపుకోవడం ఆనవాఇతి. ఈ సందర్భంగా కొణిజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్ రావు ముస్లిం లకు కొణిజర్ల మండలం దుద్దెపూడి గ్రామంలో రంజాన్ మసాన్ని పురస్కరించుకొని సేమియా ప్యాకెట్స్,పంచదార ప్యాకెట్లను సుమారు 70 కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాటాడుతూ రంజాన్ మాసం లో ముస్లింలు ప్రతీ వక్కరూ వారి వారి కుటుంబ సభ్యులు పేరుమీద కొంత దానాన్ని పేదలకు ఇవ్వడం వారి పండుగ సాంప్రదాయం కావడం కావడం గర్వ కారణం అని అలాగే ప్రతీ వక్కరూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే కులమాటల బేధాబి ప్రాయాలు విడిచి సోదరా భావం అలవర్చుకోవాలని, దాన గుణాన్ని కలిగి ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాతా సుధాకర్ రావు,ఎస్కే సైదులు, చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, శ్రీను, మరే దాస్, సైదులు, మహమ్మద్, సుభాని,జానీ పాషా, హాజీ బాబా, మీరా సాహెబ్, బాబావలి, జానిమియా, కాశీం సైదా, రొట్టె జానీ.,యాకు మియా, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**కల్లూరు టౌన్, ఏప్రిల్ 7(మనం న్యూస్) :** కల్లూరుపట్టణ ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం 6 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామపంచాయతీ కార్మికురాలు కాకాటి ధనమ్మ మరణించారు.గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బందిగా రోజువారిగా నిర్వహించే విధుల్లో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారి వెంట చెత్తను సేకరిస్తూ రోడ్డు దాటుతున్న క్రమంలో వేగంగా వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆమె తలకు బలమైన గాయాలయ్యాయి.దాంతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి 108 వాహనం ద్వారా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా ఆమె మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.ఈ సంఘటన విషయమై కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కళ్ళల్లో ఆరబెట్టిన మిర్చి పంటను తగలబెట్టిన గుర్తుతెలియని దుండగులు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** మండల పరిధిలోని తాళ్ళచెరువు గ్రామంలో గురువారం రాత్రి కళ్ళల్లో ఆరబెట్టిన మిర్చి పంటను గుర్తు తెలియని దుండగులు తగలబెట్టిన సంఘటన గురువారం రాత్రి జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి తాళ్ళచెరువు గ్రామానికి చెందిన పుల్కాని వెంకన్న రెండు ఎకరాల్లో పండిన మిర్చి పంటను ఆరుగాలం కష్టం చేసి అప్పులు చేసి మిర్చి పంట చేతికి రాగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు మిర్చి పంటను దగ్ధం చేశారని ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు

# వరంగల్ సభ డిక్లరేషన్ అమలు చేస్తాం

## హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం కాకరావయి గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో గడప గడపకు వెళ్ళి రాహుల్ గాంధీ సందేశం కరపత్రాలను అందిస్తు, జనం సమస్యల్ని వింటూ రైతులతో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో కాకారావాయి గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఎంపీటీసీ పాపా నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయెల్ సోలిపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్సూర్ దేవేందర్ లాలూ నాయక్ మేకల తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు భద్రు మోతీలాల్ ఏనుకుంట తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు విజయ్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు శ్రీకాంత్ సుమన్ ప్రసాద్ రాజేష్ పవన్ సురేష్ హుస్సేన్ సతీష్ రమేష్ మాల్సూర్ దేవ లాలూ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

## ధర్నా చౌక్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు...




**ఖమ్మం, ఏప్రిల్ 7(మనం న్యూస్)** : నిరుద్యోగులు, విద్యార్థుల పట్ల బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం చూపుతున్న కక్షపూరిత వైఖరి పట్ల నిరసన తెలుపుతూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు . వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ ఆధ్యర్యంలో నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల ఏర్పాటు చేసిన టీ - సేవ్ ( తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వేకెన్సీస్ ఎంప్లాయిమెంట్ ) కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు జిల్లా పరిషత్ కూడలి లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పెద్ద యెత్తున కాగడాల ప్రదర్శన లో నిరుద్యోగులు విద్యార్థులు పాల్గొని బి ఆర్ఎస్ ప్రబుత్యాన్ని తక్షణం రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన గా ముందుకు కదిలారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ బిశ్వాస్ కమిటీ ప్రకారం వెంటనే 1.91లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రిలీజ్ చేయాలి- టీఎస్ పిఎస్ బోర్డును ప్రక్షాళన చేయాలి. పేపర్లు బయటకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి టీఎస్ పిఎస్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి టీఎస్ పిఎస్ ప్రశ్నాపత్రాల కుంభకోణంలో దోషులను కఠినంగా శిక్షించాలి. పరీక్షలు తిరిగి నిర్వహించాలి- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3016 నిరుద్యోగ భృతి చెల్లించాలి- ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలి- బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా అర్హులకు లోన్లు అందజేయాలి- విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి- పేద విద్యార్థులపై భారం పడకుండా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలి- విద్యార్థులకు పెండింగ్ స్కాలర్ షిప్ లు అందజేయాలి - యూనివర్సిటీలకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి- యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి- అన్ని రకాల విద్యాలయాల్లో యుద్ధప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పించాలి- హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తా అని మాయమాటలు చెప్పి కాలం వెళ్ళదేసాడు ఇకనుంచి తెలంగాణ ఆశాజ్యోతి గా షర్మిల అక్క ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వం చూపుతున్న వివక్షా ను ఎండకడుతుంది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్రి శ్రీనివాస్ , కొండాటి నరసింహ , రాజవర్ధనరెడ్డి , గంగరాజు , ఉదయకుమార్ , టుజు పాషా, ప్రవీణ్ రెడ్డి , సుధాకర్ , సురేష్, అరుణ, రత్నకుమారి, కోటి, వరుణ్, శివరావు, అల్లిక వెంకట్, నాగరాజు రెడ్డి, హరీష్, వినయ్, వంశీ, గోపి జెసి పాల్గొన్నారు .

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలో శుక్రవారం రోజు 25, 26, 23 వార్డులలో మహబూబాబాద్ శాసన సభ్యులు శంకర్ నాయక్ పర్యటించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీకి మంజూరు చేసిన 50 కోట్ల ప్రత్యేక నిధుల నుండి ప్రతి వార్డుకు 50లక్షలు కేటాయించగా పట్టణంలోని 25, 26 మరియు 23 వార్డుల్లో వాడ వాడల్లో తిరుగుతూ నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వార్డులో పలు అభివృద్ధి పనులను స్థానిక కౌన్సిలర్ నాయకులతో కలిసి ఎంపిక చేయడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డా, రామ్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న , పట్టణ అధ్యక్ష కార్యాదర్శులు గద్దె రవి , గోగుల రాజు , ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ , స్థానిక వార్డు కౌన్సిలర్లు షేక్ ఫరీదా ఖలీల్, డౌలగర్ స్వాతి శంకర్, మర్నేని శ్రీదేవి రఘు, జన్ను మహేందర్, మార్నేని కిరణ్, వీరేందర్, అమీర్, వార్డు ఇంచార్జ్ లు, మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, తదితరులు ఉన్నారు.

మనం మహబూబాబాద్

# హస్తంలో ఐదుగురు... బీ ఫామ్ అందుకునేదెవరో..?

- మహబూబాబాద్ డోర్నకల్ ఇంచర్జిగా ఎడవల్లి కృష్ణ నియామకం
-గ్రూపులకు ఇప్పటికైనా చెక్ పెడతారా..
- ఇది ఎడవల్లికి సాధ్యం అయ్యే పనేనా?.



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించే వ్యక్తుల్లో డాక్టర్ మురళి నాయక్ ఒకరు ఇటు సీనియర్ సిటిజన్స్ ను కలుపుకుపోవడంలోను అటు యువతలోనూ మంచి ఫాలోయింగ్ ఉన్న నేత మురళి నాయక్ గ్రామాల్లో మంచిపట్టున్న మురళి నాయక్ అటు డాక్టర్ గారు మహబూబాబాద్ ప్రజలకు సుపరిచితుడు కాంగ్రెస్ నుంచి మచ్చలేని నాయకుడిగా ఎదిగిన మురళి నాయక్ 2018 ఎన్నికల్లో కూడా సీటు ఆశించి బంగపడ్డాడు ఈసారైనా టికెట్ దక్కుతుందని ఆశగా ఎదురు చూస్తున్నాడు టికెట్ వస్తే ఎమ్మెల్యే శంకర్ నాయక్ గట్టి పోటీ ఇచ్చే నాయకుడు ఇతనే అని ప్రజలు చర్చించుకుంటున్నారు అసలు సీటు వస్తుందో లేదో అని మరికొందరు చెవులు కోరుక్కుంటున్నారు కాంగ్రెస్ పార్టీ నుంచి ఈసారైనా టికెట్ దక్కుతుందని భావిస్తున్న మురళి నాయక్ కు రేవంత్ రెడ్డి న్యాయం చేయగలడా హాత్ సే హాత్ జోడో యాత్రలో మహబూబాబాద్ విచ్చేసిన రేవంత్ రెడ్డి మురళి నాయక్ కు ఏమి హామీ ఇచ్చాడు. హాత్ సే హాత్ జోడో యాత్ర చేస్తున్న మురళీ నాయక్ టికెట్ కన్ఫర్మ్ చేసుకున్నట్లేనా? ఈసారి ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయగలదా చూద్దాం

ఆశావాహుల్లో ముఖ్యంగా నిలిచేది పిసిసి అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ కాంగ్రెస్ జాతీయ నాయకులతో సత్సంబంధాలు కలిగిన నేత కావడం వలన సీట్ తనకే వస్తుందని బలంగా నమ్ముతున్న నేత. జాతీయ నేతగా గుర్తింపు పొందిన బెల్లయ్య నాయక్ గ్రామాల ఉసే మరిచడంటున్నారు ప్రజలు. మహబూబాబాద్ లో వర్గ పోరు లేకుండా చేయాలని పిసిసి అధికార ప్రతినిధిగా ఆయన్ని నియమించారు అని కాంగ్రెస్ శ్రేణుల్లోని కొందరు పెద్దలు చర్చించుకుంటున్నారు

నియోజకవర్గ గ్రామాల్లో మురళి నాయక్, దస్రు నాయక్ ఎవరున్నా కాంగ్రెస్స్ ను ఈ సారి గెలిపించుకుంటం అంటున్న ప్రజలు బెల్లయ్య నాయక్ వైపు చూస్తారా ? బెల్లయ్య నాయక్ పై సర్వేలు ఎం వెల్లడిస్తున్నాయి. టికెట్ రాకపోతే బెల్లయ్య నాయక్ ఏం చేయబోతున్నాడు ఒకవేళ రెబెల్ గా పోటీ చేస్తాడా వేచి చూడాల్సిందే అంటున్నారు నియోజకవర్గ ప్రజలు.

మాజీ ఎంపీ 2018 ఎన్నికల్ల అభ్యర్థిగా ఉన్న బలరాం నాయక్ మరోసారి తన అదృష్టం పరీక్షించుకోవాలనుకుంటున్నాడు కాంగ్రెస్ లోని పెద్దపెద్ద నేతలతో పరిచయాలు ఉన్న బలరాం నాయక్ సీట్ తెచ్చుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు కానీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు గట్టి పోటీ ఇవ్వ గలుగుతాడా అంటున్న నియోజకవర్గ ప్రజలు? టిపిసిసి చీఫ్ రేవంత్ తో మంచి సంబంధాలు ఉన్న బలరాం నాయక్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం పోటీ చేస్తాడా లేదా ఎంపీ బరిలో ఉంటాడా కొంచెం సందిగ్ధంలో ఉన్నట్టు ఆయన అనుచరులు ముఖ్య నేతలు చర్చించుకుంటున్నారు. రానున్న ఆరు ఏడు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని చర్చించుకుంటున్న సమయంలో రేవంత్ రెడ్డి రహస్యంగా ఏమైనా సర్వేలు చేయిస్తున్నాడా సర్వేల ఫలితాల ఆధారంగా టికెట్లు కన్ఫామ్ చేసే ఛాన్స్ ఉందా రేవంత్ రెడ్డి ఎటువంటి నిర్ణయం తీసుకోబోతున్నాడు మళ్లీ మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందా?? ఒకవైపు బిఆర్ఎస్ 80% సిట్టింగ్లకు టికెట్లు కన్ఫామ్ అని చెప్పి ఆత్మీయ సమ్మేళనాలతో దూసుకుపోతుంటే కాంగ్రెస్ నుంచి మహబూబాబాద్ బరిలో నిల్చునేది ఎవరో తెలియక ప్రచారం వైపు ఎవరు మొగ్గు చూపడం లేదు అని కార్యకర్తలు వాపోతున్నారు టికెట్ ఎవరికి వస్తుందో తెలియని కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి ఎప్పుడు వెళ్తారు ఎప్పుడు ఓటు అడుగుతారు అని ప్రజలే బాహాటంగా చర్చించుకుంటున్నారు.

కాంగ్రెస్ నుంచి బీఫామ్ కోసం ఎదురుచూస్తున్న మహిళ నేత మాజీ పీసీసీ జనరల్ సెక్రెటరీ నూనవత్ రాధా. మహిళలకు 33% రిజర్వేషన్ అని మహిళా బిల్లు తీసుకోరానున్న నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి మహిళలకు సీట్ రిజర్వ్ డ్ అయితే రాధా అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి పోటీ లేకుండా ఉంటుంది. మరోవైపు బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత బారాస ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తే ఆమెకు పోటీగా కాంగ్రెస్ నుంచి రాధాను ప్రకటించే ఆలోచన లేకపోలేదు. మహబూబాబాద్ నియోజకవర్గ నుంచి మహిళా అభ్యర్థుల మధ్యనే పోటీ ఉంటే అది ఎలా రసకందాయంలో ఉంటుందో అని రాజకీయ నేతలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

టిపిసిసి సభ్యుడు దస్రు నాయక్ సైతం తనకు ఒక అవకాశం ఇవ్వవలసిందిగా అధిష్టానాన్ని కోరుతున్నట్లు సమాచారం. అయితే దస్రు నాయక్ మాత్రం తను ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పోటీ చేస్తున్నట్టు ఎప్పుడు ఎక్కడ ప్రకటించలేదు. అభ్యర్థి ఎవరైనా మద్దతు ఇవ్వడానికి ముందు వరుసలో దస్రు నాయక్ వుంటాడని కాంగ్రెస్ శ్రేణులు పొగడ్తలతో ముంచెత్తారు. మరి దస్రూ నాయక్ పోటి చేయనున్నారా ఆ వైపుగా అలోచన ఏమైనా చేశారా తెలియాలంటే ఎన్నికలు వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.

# కరుణామయుడు ఏసుక్రీస్తు

– ఘనంగా గార్లలో గుడ్ ఫ్రైడే వేడుకలు



**గార్ల, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** దైవ కుమారుడు, కరుణామయుడు ఏసు క్రీస్తు మానవాళిని పాపాల నుంచి విముక్తి చేయడానికి ఈ లోకంలో జన్మించి శిలువలో రక్తం చిందించి ప్రాణాలు అర్పించారని, రెండవ ఫాదర్ దిలీప్ కుమార్ అన్నారు.

గార్ల మండల కేంద్రంలోని స్థానిక ఆర్ సి ఎం చర్చ్ దైవజనులు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను గార్లలో ఘనంగా నిర్వహించారు.ఏసుక్రీస్తు ప్రాణ త్యాగం చేసిన రోజు కావడంతో త్యాగానికి ప్రతీకగా శుభశుక్రవారం తోలుత ఉదయాన్నే క్రైస్తవులు ఏసు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో ఆయా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని సిలువ వేయబడిన ఏసుక్రీస్తును ఆయన శ్రమలను ధ్యానం చేస్తూ 14 స్థలాలలో దేవునిని ఘనంగా ఆరాధిస్తూ సిలువ యాగం చేపట్టి గార్ల పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టి ఏసుక్రీస్తు కొరకు అతి గొప్పగా ప్రార్థనలు చేస్తూ ప్రభువును బంధించడం నుంచి సిలువ వేసే వరకు సంబంధించిన వివిధ కళారూపా ఘట్టాలను ప్రదర్శిస్తూ యేసయ్య భక్తి గీతాలు ఆలపిస్తూ 400 మంది విస్వాసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాల భవన్ వద్ద ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు శిలువను భక్తులు తాకి ప్రార్థించారు. ఈ సందర్భంగా దైవజనులు దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు అనుసరించిన శాంతి మార్గం సిలువలో పలికిన ఏడు మాటలను సందేశం ఇచ్చారు .సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన శిలువపై ప్రాణాలు అర్పించారని గుడ్ ఫ్రైడే ద్వారా ఏసుక్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటల ద్వారా క్షమాగుణం బాధ్యత ప్రేమ పాపపు ఒప్పుకోలు దయా గుణాలను అలవర్చుకోవాలన్నారు. పాపపు జీవితాన్ని వదిలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచి పరలోకం చేరాలని బోధించారు .ఈ కార్యక్రమంలో దైవజనులు జోసెఫ్ టెస్టిన్ సిస్టర్స్ టెస్సి జెయిన్స్ రోష్మి అంజలి బాలస్వామి రమేష్ కిరణ్ ప్రేమ్ కుమార్ నరేష్ బాలు రానా సచిన్ శశిరేఖ నిర్మల ఏసుప్రభు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబాన్ని ఆదుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** పేద కుటుంబాలను ఆపద సమయంలో ఆర్థికంగా సహాయం చేస్తూ వారి కుటుంబాలకు అండగా అండగా ఉంటున్నాడు చిలువేరు సమ్మయ్య గౌడ్. కేసముద్రం మండలంలో పెనుగొండ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఉడుగుల ప్రభావతి మార్చి 29న మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి దశ దిన కర్మకు అవసర నిమిత్తం వంద కిలోల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించాడు. . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుబ్బకుల వెంకన్న, ఉపసర్పంచ్ షేక్ బాలుషాహిత్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దామర కొండ ప్రవీణ్, సామల నర్సయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పెదగాని వెంకన్న, షేక్ ఖాదర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుణగంటి అశోక్ గౌడ్, దడ్వాయి సంఘం మండల అధ్యక్షులు ఎర్రం శెట్టి అశోక్, బిర్రు యుగంధర్,వాంకుడోత్ రాజా, మాజీ సర్పంచ్ కంకల ఐలయ్య, గౌడ సంఘం పెద్ద మాచర్ల కొమరయ్య, గంధం శ్రీను,నలమాస జగన్, గంధసిరి వెంకన్న, నలమాస శంకర్, మాచర్ల గణేష్, శివ యాదవ, నలమాస వెంకన్న, మహేష్,నరేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

## – ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**గార్ల, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ఇల్లందు శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు. గార్ల మండల పరిధిలోని బాలాజీ తండా గ్రామపంచాయతీలో శుక్రవారం 55 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 25 లక్షలు డి ఎం ఎఫ్ టి నిధుల కింద 30 లక్షల రూపాయలు ఈ గ్రామ పంచాయతీకి మంజూరైనట్లు ఆమె వివరించారు. మంజూరైన ఈ నిధులతో బాలాజీ తండా పంచాయతీలోని అన్ని రోడ్లు పూర్తయితాయని తెలిపారు. మాదారం స్టీల్ ప్లాంట్ నుండి ప్రభుత్వానికి రావలసిన డి ఎం ఎఫ్ టి నిధులు గత 39 సంవత్సరాల నుండి ఖమ్మం జిల్లాకు కేటాయించడం జరిగిందని ఈ విషయం తెలుసుకుని డి ఎం ఎఫ్ టి నిధులు మహబూబాద్ జిల్లాకు కేటాయించే విధంగా రెండు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి అందుకు సంబంధించిన పత్రాలను కలెక్టర్లకు పంపించడంతో 2021 డిసెంబర్ నుండి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అకౌంట్లోకి జమవుతున్నాయని 2021 డిసెంబర్ నుండి డి ఎం ఎఫ్ టి నిధులు ఒక కోటి 82 లక్షల రూపాయలు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అయినట్లు ఆమె వివరించారు .గతంలో ఈ నిధులు ఏడు కోట్ల రూపాయలు వైరా నియోజకవర్గానికి కేటాయించినట్లు ఆమె వివరించారు. బాలాజీ తండా శేరి పురం సర్పంచులతో పాటుగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రయత్నించడంతోపాటు ఖమ్మం ఆర్డీవో రవీందర్ సహాయ సహకారాలతో డి ఎం ఎఫ్ టి నిధులు మహబూబాబాద్ జిల్లాకు మళ్లించి 39 సంవత్సరాల చరిత్రను తిరగ రాయడం జరిగిందన్నారు. ఇల్లందు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహకారంతో 24 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు ఈ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఒక్కొక్క మండలానికి ఐదు కోట్ల రూపాయల చొప్పున కేటాయించి సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు .రెండు నెలల వ్యవధి లో ఈ పనులన్నీ పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా మాదారం స్టీల్ ప్లాంట్ లో జనరల్ మేనేజర్ తో చర్చించామని బాలాజీ తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు సహకరిస్తామని మంగలి తండా నుండి బాలాజీ తండా వరకు బీటీ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. బాలాజీ తండాను మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు సర్వశక్తుల కృషి చేస్తామని త్వరలో తండాలోని రైతులకు పోడు భూమి పట్టాలను కూడా పంపిణీ చేస్తామని వివరించారు .ఈ కార్యక్రమంలో బాలాజీ తండా సర్పంచ్ రత్నావత్ శంకర్ ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ ఎంపిటిసిలు బట్టు నాగరాజు శీలంశెట్టి రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మ నాయక్ ఉపాధ్యక్షులు బుడిగ మురళి రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మోతిలాల్ బిఆర్ఎస్ నాయకులు మీగడ శ్రీనివాస్ రమేష్ లచ్చు నాయక్ అనిల్ కుమార్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మమతానురాగాలు పెంచే సినిమా ప్రదర్శన



**మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లాలోని కంబాలపల్లి గ్రామ పంచాయతీ లో మానవతా విలువలకు అద్దంపట్టే బలగం చిత్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నంద వీరన్న ప్రదర్శింపజేశారు పల్లెటూరు నేపథ్యంలో సాగిన చిత్రం కావడంతో పిల్లలు పెద్దలు కుటుంబ సమేతంగా వచ్చి చిత్రాన్ని వీక్షించాలని ఆయన కోరారు ప్రస్తుతం సమాజంలో మనుషుల మధ్య ఉన్నవి ఆర్థిక సంబంధాలే కానీ మానవతా విలువలు కోల్పోయామని ఆ మానవతా విలువలకు ఇనుమడింప చేసేలా తీసిన బలగం చిత్రం అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి మనుషుల మధ్య ఉన్న మానవ సంబంధాలను మమతానురాగాలను పెంచి విడిపోయిన కుటుంబాలను దగ్గర చేస్తుందని మన తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో కులమతాలకు తేడా లేకుండా అనాడు ఎలా ఉన్నారు చూపిన ఇటువంటి చిత్రాన్ని చూసి ప్రజలు విద్వేషాలకు పోకుండా అందరూ కలిసికట్టుగా జీవించాలని ఆయన కోరారు సర్పంచ్ పిలుపుమేరకు గ్రామంలో ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి చిత్రాన్ని వీక్షించి ఇటువంటి మంచి చిత్రాన్ని చూపించినందుకు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు అలాగే గ్రామం లో త్వరలో జరిగే బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం సామరస్యంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలు కలసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు రెడ్డి, ముత్యాల వెంకన్న, ఆకుల శేఖర్, సుధా గాని కృష్ణ కాంత్, పోలేపొంగు ఎల్లయ్య, దాసరి మోహన్ రావు పాల్గొన్నారు.

# 9 నుండి తానంచర్ల శ్రీ గంగాభవాని జాతర



**మరిపెడ, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామం పాలేరు నది ఒడ్డున స్వయంభూ గా వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి జాతర 9 నుండి 11వ తేదీ వరకు జాతర జరుగుతుందని శ్రీ గంగా భవాని ఆలయ ప్రధాన పూజారి యాసారపు లింగయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంగాభవాని జాతర విశిష్టతను ఆయన వివరించారు .కోరిన కోరికలు తీర్చే గంగమ్మ తల్లి అన్నారు. సంతానం, బావులు పడటం, బోర్లు పడాడం కోసం చేసే పూజలకు అమ్మవారు వరాల అందిస్తారని ఆయన పేర్కొన్నారు. తామంచర్ల గ్రామ భూస్వామి రామస్వామి రాఘవరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో స్వయంభూగా వెలసిన అమ్మవారు రాఘవ రెడ్డి కలలో కనిపించి తనకు పూజా అధికారములు చేయమని ఆదేశించగా రాఘవరెడ్డి తన యాదవ మిత్రులతో కలిసి దట్టమైన పొదలు తొలగించగా ఆ పొదలో దేశంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్దదైన ఏకశిలా శివలింగాకారం కనిపించగా పూజా అధికారాల జరిపించుకొని నాటినుండి నేటి వరకు రాఘవ రెడ్డి కుటుంబకులు ధర్మకర్తలుగా, యాదవులు పూజారులుగా ఉంటూ ఆలయ అభివృద్ధిని చేసుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరకు విశిష్ట చరిత్ర ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే మూడు రోజులు జరిగే జాతర కు ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల నుండి వేలాదిగా భక్తులు తల్లి వస్తారని తెలిపారు. అంతేగాక రాజకీయ నాయకుల కోరికలు నెరవేరుతాయన్నారు. ఈ జాతరకు డోర్నకల్, తుంగతుర్తి, పాలేరు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు రాజకీయ నేతలు పాల్గొంటారని వారితోపాటు గ్రామ పెద్దలు రామ సహాయం రంగారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాసినపెల్లి, తానంచర్ల, యాదవుల నృత్యాలతో పండగ కొనసాగుతుందన్నారు.9న జాతర ప్రారంభమై, పదో తేదీన సోమవారం బోనాలు, 11వ తేదీన చంద్రపట్నం జాగిలాలు పోయటం ఉంటాయన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయాలని కోరారు.

# సాగు చేసిన పంటల నమోదు తప్పనిసరి

## – జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రునాయక్



**గార్ల, ఏప్రిల్ 7 (మనం న్యూస్) :** రబీలో పంటలో సాగు చేసిన రైతులు అంతా పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రు నాయక్ అన్నారు. గార్ల మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో శుక్రవారం పంటల నమోదు కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా పంటలను పరిశీలించారు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా యాసంగి సీజన్ ఆన్ లైన్ లో నమోదు చేసిన పంటల నమోదు కచ్చితత్వాన్ని తనిఖీ చేశారు. అనంతరం శత్రు నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని 16 మండలాలలో ప్రతి ఆదివారం ఒక మండలంలో 20 వ్యవసాయ క్షేత్రాలను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు డి ఎ వో కు జిల్లా వ్యవసాయ అధికారి కేటాయిస్తారని పంట వివరాలు కరెక్ట్ గా నమోదు చేశారా లేదా అనే వివరాలను క్రాఫ్ బుకింగ్ యాప్ లో సెల్ఫీ తీసి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ వానాకాలం యాసంగి సీజన్ లో నిర్వహించబడుతుందని ఇదే విధంగా మండల వ్యవసాయశాఖ అధికారులు ఏ డి ఏ లకు వారానికి 40 క్షేత్రాలు కేటాయించబడతాయని దీని ద్వారా పంటల నమోదు కచ్చితత్వం తెలుస్తుందని విస్తరణాధికారులు రైతులు సాగు చేసిన పంటలనే నమోదు చేసే అవకాశం ఉంటుందని ఈ పరిశీలన ద్వారా రైతులు తమ పంట వివరాలను సరిగా నమోదు చేసే విధంగా తోడ్పాటునిస్తుందని ఆయన తెలిపారు.పంట నమోదు చేయించకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలతో పాటు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టం జరిగితే రైతులకు ఎలాంటి పరిహారం రాదన్నారు. కావున రైతులంతా రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి రామారావు విస్తరణ అధికారి ప్రశాంత్ రైతు రావూరి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు



# హరిత హారం మొక్కలు అగ్నికి ఆహుతి

## – ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం

**మరిపెడ, ఏప్రిల్ 7 (మనం న్యూస్):** మరిపెడ మండలంలోని గిరిపురం– బురహాన్ పురం గ్రామాల మధ్య 365 జాతీయ రహదారి పక్కన ఉన్న రైతులు చెత్తకు నిప్పు పెట్టడంతో పక్కన ఉన్న హరితహారం ప్లాంటేషన్ మొక్కలు అగ్నికి ఆహుతవుతున్నాయి. రైతులకు అవగాహన కల్పించాల్సిన అటవీ అధికారుల నిర్లక్ష్యంతోనే మొక్కలు కాలిపోతున్నాయన్న ఆరోపణలొస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం పర్యావరణం ...పరిరక్షణ ...పచ్చదనం.... పేరుతో లక్షలు ఖర్చుపెట్టి మొక్కలు నాటి చెట్లను పెంచుతుండగా ప్రభుత్వ లక్ష్యానికి కొంతమంది అధికారులు చెడ్డ పేరు చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలిసి తెలియక రైతులు పంట వేసే సమయంలో రోడ్డు వైపు ఉన్న చెత్తకు నిప్పు పెడుతుండటంతో పచ్చని చెట్లు నిప్పుకు మాడి పోతు న్నాయి. ఫారెస్ట్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని వారి తీరు పట్ల ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హరితహారం లో నాటిన మొక్కలను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అధికారు లపై ఉందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఈ సంఘటన పట్ల నిర్లక్ష్యం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కెటిపిఎస్‌లో వ్యక్తి మృతి

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 7(మనం న్యూస్):** శుక్రవారం తెల్లవారు జామున ఉదయం 04:00 గంటలకి పాల్వంచ కేటీపీఎస్ లో డ్రైవర్ చట్ట.రమేష్ తండ్రి కనకయ్య,40సం' వృత్తి లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు, వీరిది జక్కపల్లి గ్రామం, కుసుమంచి మండలం,ఖమ్మం జిల్లా,తను నడుపుతున్న లారీ లో యాష్ నింపుకున్న తరవాత లారీ పైన గల మూత ని టైట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ లారీ పైనుంచి క్రింద పడి తలకి,శరీరానికి బలమైన గాయాలు అయినాయి. తోటి ట్యాంకర్ డ్రైవర్స్ అతని ని వెంటనే అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా వైద్యులు పరిక్షించి అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించారు. మృతుని భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు పాల్వంచ పట్టణ ఎస్సై కె. నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.